www.sakshieducation.com

# PART - I

## CHILD DEVELOPMENT AND PEDAGOGY

BOOKLET **D**

1. As per the NCF, 2005, knowledge shall be
   (1) constructed based on the information available in textbooks only
   (2) retrieved from the information stored
   (3) constructed through experiences and interactions
   (4) received passively from experienced elders

   NCF, 2005 ప్రకారం, జ్ఞానాన్ని ఇలా పొందాలి
   (1) పాఠ్యపుస్తకాలలో అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా మాత్రమే నిర్మించబడాలి
   (2) నిల్వ చేయబడిన సమాచారం నుండి తిరిగి పొందాలి
   (3) అనుభవాలు, పరస్పర చర్యల ద్వారా నిర్మించబడాలి
   (4) అనుభవజ్ఞులైన పెద్దల నుండి నిష్క్రియాత్మకంగా స్వీకరించాలి

2. From the following, identify the CORRECT statement with respect to 'Maslow's Hierarchy of Needs'
   (1) All persons can attain Self-Actualisation with the increase in age
   (2) It is not necessary for a person to follow the Hierarchy of Needs to attain Self-Actualisation
   (3) A person can reach Self-Actualisation immediately on fulfillment of Physiological needs
   (4) A person can reach the highest level need, i.e. Self-Actualisation, on fulfillment of all the lower needs.

   క్రింది వాటి నుండి, 'మాస్లో అవసరాల అనుక్రమణిక' కు సంబంధించి సరైన స్టేట్మెంట్ ను గుర్తించండి
   (1) వయస్సు పెరిగే కొద్ది వ్యక్తులందరూ 'ఆత్మ సాఫల్యత' ను పొందవచ్చు
   (2) ఒక వ్యక్తి 'ఆత్మ సాఫల్యత' ను సాధించడానికి అవసరాల అనుక్రమణికను అనుసరించాల్సిన అవసరం లేదు
   (3) ఒక వ్యక్తి శారీరక అవసరాలు నెరవేరగానే 'ఆత్మ సాఫల్యత' ను చేరుకోగలడు
   (4) ఒక వ్యక్తి అన్ని నిమ్న అవసరాలు నెరవేరిన తరువాతనే అత్యున్నత స్థాయి అవసరం, అనగా 'ఆత్మ సాఫల్యత' ను చేరుకోగలడు

3. The parents, on observing their son showing interest in singing, approached the teacher to guide whether they can encourage their son to become a professional singer in future. To know the potential of the child and guide the parents, the teacher need to assess this aspect of the child
   (1) Attitude
   (2) Creativity
   (3) Interest
   (4) Aptitude

   తమ కొడుకు పాడటం పట్ల ఆసక్తి చూపడాన్ని గమనించిన తల్లిదండ్రులు, భవిష్యత్తులో తమ కొడుకును ప్రొఫెషనల్ సింగర్‌ని చేసేందుకు ప్రోత్సహించాలా లేదా అనే మార్గనిర్దేశం చేయమని ఉపాధ్యాయుడిని సంప్రదించారు. పిల్లవాని సామర్థ్యాన్ని తెలుసుకోవడానికి, తల్లిదండ్రులకు మార్గనిర్దేశం చేయడానికి, ఆ పిల్లవాని ఈ అంశంలో ఉపాధ్యాయుడు అంచనా వేయాలి
   (1) వైఖరి
   (2) సృజనాత్మకత
   (3) ఆసక్తి
   (4) సహజ సామర్థ్యం



www.sakshieducation.com

www.sakshieducation.com



4. As per the section 29 (2) of the RTE Act, 2009, one of the following need not be considered by the academic authority while laying down the curriculum and evaluation procedure

(1) Comprehensive and continuous evaluation of child's understanding of knowledge

(2) Building up child's knowledge, potentiality and talent

(3) Medium of instruction shall, as far as possible, be in English from Class VI

(4) All round development of the child

RTE చట్టం, 2009 లోని సెక్షన్ 29 (2) ప్రకారం, విద్యా ప్రణాళిక, మూల్యాంకన విధానాన్ని నిర్దేశించేటప్పుడు అకడమిక్ అథారిటీ, కిందివాటిలో ఒకదాన్ని పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం లేదు

(1) పిల్లల జ్ఞాన అవగాహనపై సమగ్ర నిరంతర మూల్యాంకనం

(2) పిల్లల జ్ఞానం, సామర్థ్యం, ప్రతిభను పెంపొందించడం

(3) బోధన మాధ్యమం వీలైనంత వరకు VI వ తరగతి నుండి ఆంగ్లంలో ఉండాలి

(4) పిల్లల సర్వతోముఖాభివృద్ధి

5. From the following, identify the tool that DOES NOT assess attitude

(1) Cattell's 16 PF

(2) Thurstone Equal Appearing Interval Scale

(3) Guttman's Scalogram

(4) Bogardus Social Distance Scale

కింది వాటిలో, వైఖరిని మాపనం చేయని సాధనాన్ని గుర్తించండి

(1) కాటెల్స్ 16 PF

(2) థర్స్టన్ ఈక్వల్ అప్పియరింగ్ ఇంటర్వెల్ స్కేల్

(3) గట్మన్స్ స్కేలోగ్రామ్

(4) బోగార్డస్ సోషల్ డిస్టెన్స్ స్కేల్

6. Children reared with over-protective style of parenting exhibits one of the following feature

(1) more emotional stability

(2) leads the life more independently

(3) better understanding of the world

(4) less competent social skills

అతి సంరక్షణ పెంపక శైలిలో పెరిగిన పిల్లలు ఈ కింది లక్షణాన్ని ప్రదర్శిస్తారు

(1) మరింత భావోద్వేగ స్థిరత్వం

(2) జీవితాన్ని మరింత స్వతంత్రంగా కొనసాగించుట

(3) ప్రపంచం గురించి మెరుగైన అవగాహన

(4) తక్కువ సమర్థత గల సామాజిక నైపుణ్యాలు

7. Identify the concept that is NOT related to Vygotsky's Social-Constructivism

(1) Zone of Proximal Development

(2) Scaffolding

(3) Egocentrism

(4) Private Speech

వైగాట్స్కీ సాంఘిక-నిర్మాణాత్మక సిద్ధాంతానికి సంబంధం లేని భావనను గుర్తించండి

(1) జోన్ ఆఫ్ ప్రాక్సిమల్ డెవలప్మెంట్

(2) స్కాఫోల్డింగ్

(3) అహంకేంద్రవాదం

(4) ప్రైవేట్ ప్రసంగం



www.sakshieducation.com

www.sakshieducation.com



8. Rohan knows that even if makes any mistake or does something wrong in life, his parents would treat him with love, affection and would value his decision. Rohan's parents are demonstrating
   (1) Self-Actualization
   (2) Congruence
   (3) Unconditional Positive Regard
   (4) Conditional Positive Regard

   జీవితంలో ఏదైనా పొరపాటు చేసినా లేదా ఏదైనా తప్పు చేసినా, అతని తల్లిదండ్రులు అతనిని ప్రేమతో, ఆప్యాయతతో చూస్తారని, అతని నిర్ణయానికి విలువ ఇస్తారని రోహన్ కి తెలుసు. రోహన్ తల్లిదండ్రులు దీనిని ప్రదర్శిస్తున్నారు
   (1) ఆత్మ సాఫల్యత
   (2) సారూప్యత
   (3) నిబంధనలు లేని సానుకూల గౌరవం
   (4) నిబంధనలతో కూడిన సానుకూల గౌరవం

Teaching can be adapted to meet the individual needs of diverse learners by
   (1) Enforcing strict teaching methods to achieve uniformity among learners.
   (2) Employing differentiated instruction to cater to learners' unique abilities, interests and learning styles.
   (3) Implementing a homogeneous teaching method for all learners.
   (4) Neglecting individual differences and following a standardized instructional approach.

   విభిన్న అభ్యాసకుల వ్యక్తిగత అవసరాలను తీర్చుటకు బోధనను ఇలా స్వీకరించుట
   (1) అభ్యాసకులలో ఏకరూపతను సాధించడానికి కఠినమైన బోధనా పద్ధతులను అమలు చేయడం
   (2) అభ్యాసకుల ప్రత్యేక సామర్థ్యాలు, ఆసక్తులు, అభ్యసన శైలులను తీర్చుటకు విభిన్న బోధనలను అమలుచేయడం
   (3) అభ్యాసకులందరికీ సజాతీయమైన బోధనా పద్ధతిని అమలు చేయడం
   (4) వైయక్తిక భేదాలను పట్టించుకోకుండా, ప్రామాణికమైన బోధనా ఉపగమాన్ని అనుసరించడం

10. According to Bruner's theory of instruction, learners construct knowledge through:
   (1) Memorization and rote learning
   (2) Direct instruction and explicit guidance
   (3) Exploration, discovery and active participation
   (4) Passive reception of information from the teacher

   బ్రూనర్ బోధనా సిద్ధాంతం ప్రకారం, అభ్యాసకులు దీని ద్వారా జ్ఞానాన్ని నిర్మించుకుంటారు
   (1) కంఠస్థం చేయుట, బట్టీ అభ్యసనం
   (2) ప్రత్యక్ష బోధన, స్పష్టమైన మార్గదర్శకత్వం
   (3) అన్వేషణ, ఆవిష్కరణ, చురుకుగా పాల్గొనడం
   (4) ఉపాధ్యాయుని నుండి సమాచారంను నిష్క్రియాత్మకంగా స్వీకరించుట



www.sakshieducation.com

www.sakshieducation.com



11. In the interactive phase of teaching, the teacher engages in activities such as:
(1) Preparing materials for future lessons
(2) Presentation of concepts and facilitating discussions
(3) Assessing students' performance and assigning grades
(4) Reflecting on the effectiveness of the teaching learning process

బోధన నిర్వాహణ దశలో, ఉపాధ్యాయుడు ఇలాంటి కృత్యాలలో నిమగ్నమవుతాడు
(1) భవిష్యత్ పాఠాల కోసం సామాగ్రిని సిద్ధం చేయడం
(2) భావనలను ప్రదర్శించుట, చర్చలను సౌకర్యవంతం చేయుట
(3) విద్యార్థుల నిష్పాదనను మదింపు చేసి, గ్రేడ్‌లను కేటాయించుట
(4) బోధనాభ్యసన ప్రక్రియ ప్రభావాన్ని ప్రతిబింబించుట

12. A six - month old infant is given a new toy. He responds to it by putting the toy in his mouth. This is an example for this process of Piaget's Cognitive Development
(1) Equilibration
(2) Adaptation
(3) Accommodation
(4) Assimilation

ఆరు నెలల శిశువుకు కొత్త బొమ్మ ఇవ్వడమైంది. అతను బొమ్మను నోటిలో పెట్టడం ద్వారా దానికి ప్రతిస్పందిస్తాడు. ఇది పియాజె సంజ్ఞానాత్మక వికాస ప్రక్రియకు ఒక ఉదాహరణ
(1) సమతాస్థితి
(2) అనుకూలత
(3) అనుగుణ్యత
(4) సాంశీకరణ

13. When a new born infant cries, his whole body is involved, but as he grows, it is limited to vocal cords and eyes. The principle of development involved here is
(1) Principle of proceeding from general to specific
(2) Principle of Interaction
(3) Principle of Interrelation
(4) Principle of Integration

అప్పుడే జన్మించిన శిశువు ఏడుస్తున్నప్పుడు, అతని శరీరం మొత్తం నిమగ్నమై ఉంటుంది, కానీ అతను పెరుగుతున్నప్పుడు, అది స్వరపేటిక, కళ్ళకు మాత్రమే పరిమితమవుతుంది. ఇక్కడ ఇమిడి ఉన్న వికాస సూత్రం
(1) సాధారణం నుండి నిర్దిష్టతకు కొనసాగే సూత్రం
(2) పరస్పర చర్య సూత్రం
(3) పరస్పర సంబంధ సూత్రం
(4) సమైక్యత సూత్రం

14. According to Kohlberg, 'conscience guides behaviour of an individual', in this stage of moral development.
(1) Stage VI of post-conventional level
(2) Stage V of post-conventional level
(3) Stage IV of conventional level
(4) Stage III of conventional level

కోల్‌బర్గ్ ప్రకారం, నైతిక వికాసం లోని ఈ దశలో 'మనస్సాక్షి వ్యక్తి ప్రవర్తనను మార్గనిర్దేశం చేస్తుంది' -
(1) ఉత్తర - సాంప్రదాయ స్థాయి VI దశ
(2) ఉత్తర - సాంప్రదాయ స్థాయి V దశ
(3) సాంప్రదాయ స్థాయి IV దశ
(4) సాంప్రదాయ స్థాయి III దశ



www.sakshieducation.com

www.sakshieducation.com



15. From the following, identify an example for inter individual differences.
(1) John is active in academic activities and also participates in community service.
(2) Ramu is interested only in languages but not in other subjects.
(3) Sita is not only good in singing but also good in writing songs.
(4) Except in physical appearance, both the identical twins vary from each other in other aspects.

కింది వాటి నుండి, వ్యక్త్యంతర భేదాలకు ఒక ఉదాహరణను గుర్తించండి
(1) జాన్ విద్యా కార్యకలాపాలలో చురుకుగా ఉంటాడు, సమాజ సేవలో కూడా పాల్గొంటాడు
(2) రాముకి భాషలపైనే ఆసక్తి ఉంది కానీ ఇతర విషయాలపై ఆసక్తి లేదు
(3) సీత మంచిగా పాడటమే కాక పాటలను కూడా మంచిగా రాస్తుంది
(4) భౌతిక రూపాన్ని మినహాయించి, సమరూప కవలలు, ఇద్దరూ ఇతర అంశాలలో వేరు వేరుగా ఉంటారు

16. The individual doesn't know when he is going to be rewarded. Here, the reinforcement given is
(1) Variable reinforcement schedule
(2) Fixed ratio reinforcement schedule
(3) Fixed interval reinforcement schedule
(4) Continuous reinforcement schedule

ఒక వ్యక్తికి తనకు ఎప్పుడు బహుమతి ఇవ్వబడుతుందో తెలియదు. ఇచ్చట ఇవ్వబడిన పునర్బలనము
(1) చరశీల పునర్బలన నియమం
(2) స్థిర నిష్పత్తి పునర్బలన నియమం
(3) స్థిరకాల వ్యవధి పునర్బలన నియమం
(4) నిరంతర పునర్బలన నియమం

17. A student learning by perceiving the situation holistically is
(1) Insightful learning
(2) Classical conditioning
(3) Operant conditioning
(4) Trial and error learning

సన్నివేశాన్ని సమగ్రంగా ప్రత్యక్షీకరించడం ద్వారా ఒక విద్యార్థి అభ్యసించడం
(1) అంతర్ దృష్టి అభ్యసనం
(2) సాంప్రదాయక నిబంధనం
(3) కార్యసాధక నిబంధనం
(4) యత్న - దోష అభ్యసనం

18. One of the following is NOT a mnemonic device
(1) Recall method
(2) Key-word method
(3) Peg-word method
(4) Method of loci

కింది వాటిలో ఒకటి కొండగుర్తు పద్ధతి కాదు
(1) రీకాల్ పద్ధతి
(2) కీ-వర్డ్ పద్ధతి
(3) పెగ్-వర్డ్ పద్ధతి
(4) లోసై పద్ధతి



www.sakshieducation.com

www.sakshieducation.com



19. A student is not able to adjust in school due to disturbed emotional state. The student was referred by the teacher to the Guidance and Counselling Centre. The guidance to be provided to the student in this

(1) Both Educational and Personal Guidance
(2) Vocational Guidance
(3) Personal Guidance
(4) Educational Guidance

ఒక విద్యార్థి చెదిరిన భావోద్వేగ స్థితి కారణంగా పాఠశాలలో సర్దుబాటు కాలేకపోతున్నాడు. ఉపాధ్యాయులు ఆ విద్యార్థిని గైడెన్స్ అండ్ కౌన్సెలింగ్ సెంటర్‌కు రెఫర్ చేశారు. ఆ విద్యార్థికి అందించాల్సిన మార్గదర్శకత్వం

(1) విద్యా, వ్యక్తిగత మార్గదర్శకత్వం రెండూను
(2) వృత్తిపరమైన మార్గదర్శకత్వం
(3) వ్యక్తిగత మార్గదర్శకత్వం
(4) విద్యా మార్గదర్శకత్వం

20. In one of the following activities performed by children, there is a scope for social, emotional, moral and physical developments

(1) Memorizing
(2) Playing
(3) Reading textbooks
(4) Solving puzzles

పిల్లలు చేసే ఈ క్రింది కార్యకలాపాలలో, ఒక దానిలో సామాజిక, ఉద్వేగ, నైతిక, శారీరక వికాసాలకు అవకాశం ఉంటుంది

(1) కంఠస్థం చేయడం
(2) ఆడటం
(3) పాఠ్యపుస్తకాలను చదవడం
(4) పజిల్స్ పరిష్కరించడం

21. Among the following statements, identify that DOES NOT reflect experiential learning.

(1) The students demonstrating the activities of local panchayat.
(2) The students collecting the specific words used in that local area.
(3) The students reading the textbooks and learning the concepts.
(4) The students performing seed germination activity at home.

కింది స్టేట్‌మెంట్‌లలో, అనుభవపూర్వక అభ్యసనాన్ని ప్రతిబింబించని దానిని గుర్తించండి

(1) విద్యార్థులు స్థానిక పంచాయతీ కార్యకలాపాలను ప్రదర్శించుట
(2) విద్యార్థులు ఆ స్థానిక ప్రాంతంలో వాడే నిర్దిష్ట పదాలను సేకరించుట
(3) విద్యార్థులు పాఠ్యపుస్తకాలను చదివి, భావనలను అభ్యసించటం
(4) విద్యార్థులు ఇంటి వద్ద విత్తన అంకురోత్పత్తి కృత్యాన్ని నిర్వహించుట

22. Holistic Progress Card of a child indicates his/her development in

(1) Cognitive, Psycho-motor and Affective Domains
(2) Affective and Conative Domains only
(3) Cognitive and Psycho-motor Domains only
(4) Cognitive Domain only

పిల్లవాని 'సమగ్ర ప్రగతి కార్డ్' వారి ఈ వికాసాన్ని సూచిస్తుంది

(1) సంజ్ఞానాత్మక, మానసిక చలనాత్మక, భావావేశ రంగాలను
(2) భావావేశ & కొనెటివ్ రంగాలను మాత్రమే
(3) సంజ్ఞానాత్మక & మానసిక చలనాత్మక రంగాలను మాత్రమే
(4) సంజ్ఞానాత్మక రంగాన్ని మాత్రమే


www.sakshieducation.com

23. A teacher conducted a study on 'The Effect of Study Habits on the Achievement of School Students'. The independent variable in this study is ..........
(1) Teacher
(2) Study Habits
(3) School Students
(4) Achievement

ఒక ఉపాధ్యాయుడు 'ది ఎఫెక్ట్ ఆఫ్ స్టడీ హాబిట్స్ ఆన్ ది అచీవ్‌మెంట్ ఆఫ్ స్కూల్ స్టూడెంట్స్' అనే అధ్యయనం చేసినాడు. ఈ అధ్యయనంలో స్వతంత్ర చరం
(1) ఉపాధ్యాయుడు
(2) స్టడీ హాబిట్స్
(3) స్కూల్ స్టూడెంట్స్
(4) అచీవ్‌మెంట్

24. Identify the INCORRECT statement regarding the use of defense mechanisms.
(1) Repeated use improves one's individual abilities.
(2) One can find an excuse to defend an unhealthy behaviour.
(3) One can avoid dealing with hurting emotions.
(4) One can deal with stress positively.

రక్షణ తంత్రాల ఉపయోగానికి సంబంధించి సరి కాని స్టేట్మెంట్‌ను గుర్తించండి
(1) మరల, మరల ఉపయోగించడం వలన ఒకరి సామర్థ్యాలు మెరుగుపడతాయి
(2) ఒకరు అనారోగ్య ప్రవర్తనను సమర్థించుకోవడానికి సాకును కనుగొనవచ్చు
(3) ఒకరు బాధ కలిగించే భావోద్వేగాలతో వ్యవహరించడాన్ని నివారించవచ్చు
(4) ఒకరు ఒత్తిడిని సానుకూలంగా ఎదుర్కోవచ్చు

25. The scope for 'student-centric' learning is minimal in this method
(1) Discussion method
(2) Heuristic method
(3) Lecture method
(4) Project method

ఈ పద్ధతిలో 'విద్యార్థి – కేంద్రిక' అభ్యసనానికి తక్కువ పరిధి ఉంటుంది
(1) చర్చా పద్ధతి
(2) అన్వేషణ పద్ధతి
(3) ఉపన్యాస పద్ధతి
(4) ప్రాజెక్ట్ పద్ధతి

26. The class teacher, while observing children in playground, makes a note of how Sheena averted a major accident by shouting immediately noticing the spark. This is an example of
(1) Introspection
(2) Anecdotal Record
(3) Observation
(4) Case study

తరగతి ఉపాధ్యాయురాలు, ఆట స్థలంలో పిల్లలను గమనిస్తున్నప్పుడు, షీనా నిప్పు రవ్వను గమనించి కేకలు వేయడం ద్వారా పెద్ద ప్రమాదాన్ని ఎలా నివారించిందో నోట్ చేసింది. ఇది దీనికి ఒక ఉదాహరణ
(1) అంతఃపరీక్షణ
(2) సంఘటన రచనాత్మక రికార్డ్
(3) పరిశీలన
(4) వ్యక్తి అధ్యయన పద్ధతి



www.sakshieducation.com

www.sakshieducation.com



27. Identify the INCORRECT statement with respect to the 'developmental tasks'
   (1) Developmental tasks help the teachers in providing the appropriate learning activities
   (2) Developmental tasks help parents to check their children's development
   (3) Developmental tasks guide the educationists in framing the curriculum
   (4) Developmental tasks do not help in understanding the children's development

   'వికాసాత్మక కృత్యాలు' కు సంబంధించి సరి కాని దానిని గుర్తించండి
   (1) వికాసాత్మక కృత్యాలు ఉపాధ్యాయులకు తగిన అభ్యసన కృత్యాలను అందించడంలో సహాయపడతాయి
   (2) వికాసాత్మక కృత్యాల తల్లిదండ్రులకు తమ పిల్లల వికాసాన్ని తనిఖీ చేసుకోనుటకు సహాయపడతాయి
   (3) వికాసాత్మక కృత్యాలు విద్యావేత్తలకు విద్యాప్రణాళికను రూపొందించడంలో మార్గనిర్దేశం చేస్తాయి
   (4) వికాసాత్మక కృత్యాలు పిల్లల వికాసాన్ని అర్థం చేసుకోవడంలో సహాయపడవు

28. Learning of History neither help nor hinder the learning of Economics, this is an example of
   (1) Bilateral transfer
   (2) Zero transfer
   (3) Negative transfer
   (4) Positive transfer

   చరిత్రను నేర్చుకోవడం, ఆర్థిక శాస్త్రాన్ని నేర్చుకోవడంలో సహాయపడదు లేదా అడ్డుకోదు, ఇది దీనికి ఒక ఉదాహరణ
   (1) ద్విపార్శ్వ బదలాయింపు
   (2) శూన్య బదలాయింపు
   (3) ప్రతికూల బదలాయింపు
   (4) అనుకూల బదలాయింపు

29. This practice is NOT useful in storing the learnt material in memory for longer period
   (1) discussing the learnt material with others
   (2) learning by understanding
   (3) practicing without understanding
   (4) over usage of the learnt material meaningfully

   నేర్చుకున్న విషయాన్ని ఎక్కువ కాలం స్మృతిలో నిల్వ చేసుకోనుటకు ఈ ఆచరణ ఉపయోగపడదు
   (1) నేర్చుకున్న విషయాన్ని ఇతరులతో చర్చించడం
   (2) అవగాహన చేసుకొని నేర్చుకోవడం
   (3) అవగాహన లేకుండా సాధన చేయడం
   (4) నేర్చుకున్న విషయాన్ని అర్థవంతంగా ఎక్కువ సార్లు వినియోగించడం

30. A boy attended the school without interest initially, later on attends the school enthusiastically due to the appreciation received from the teacher for his innovative thought. This is an example of
   (1) Trial & Error Learning Theory
   (2) Social Learning Theory
   (3) Classical Conditioning Theory
   (4) Operant Conditioning Theory

   ఒక బాలుడు పాఠశాలకు మొదట్లో ఆసక్తి లేకుండా హాజరయ్యాడు, ఆ తరువాత తన వినూత్న ఆలోచనకు ఉపాధ్యాయుని నుండి వచ్చిన ప్రశంస కారణంగా ఉత్సాహంగా పాఠశాలకు హాజరవుతున్నాడు. ఇది దీనికి ఒక ఉదాహరణ
   (1) యత్న-దోష అభ్యసన సిద్ధాంతం
   (2) సాంఘిక అభ్యసన సిద్ధాంతం
   (3) సాంప్రదాయిక నిబంధన సిద్ధాంతం
   (4) కార్యసాధక నిబంధన సిద్ధాంతం



www.sakshieducation.com